# ది గాంధి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., No.H.948

ప్రధాన కార్యాలయము: మ్యూజియం రోడ్డు, గవర్నర్ పేట, విజయవాడ-2.
ఫోన్స్: 0866-2433379, 2436365

## మహాజన సభ మీటింగు అజెండా అంశములపై వివరణ

(సభ్యుల సమాచారము కొరకు)

ది. 15-03-2026 ఆదివారం ఉదయం గం. 10-30 ని.లకు **అమ్మ కళ్యాణ మండపము,** మొగల్‌రాజపురం, విజయవాడలో జరుగు మహాజనసభ సమావేశము నందు చర్చనీయాంశములపై వివరణ :

**1) పాలకవర్గము వారిచే మంజూరు చేయబడిన సభ్యత్వములను, వాపసు చేయబడిన సభ్యత్వములను ఆమోదించుట**

**వివరణ:** గత మహాజనసభ సమావేశము అనంతరము ది. 31-05-2025 నుండి 30-01-2026 వరకు సభ్యత్వ వాటాల కొరకు ధరఖాస్తు చేసుకొన్న అభ్యర్థుల ధరఖాస్తులను పాలకవర్గము వారు పరిశీలించి 1222 మంది అభ్యర్థులకు సభ్యత్వము మంజూరు చేసి వారి నుండి రు. 91.89 లక్షలను వాటా మూల ధనముగా వసూలుచేసి యున్నారు. అదే కాలములో 572 మంది సభ్యుల విజ్ఞప్తి మేరకు వారి వాటా మూలధనము రు. 95.84 లక్షలను వాపసు చేసి యున్నారు.

బ్యాంకు నందు 31-05-2025 నాటికి 20895 మంది సభ్యుల యొక్క నిల్వ యున్న వాటా మూలధనము రు.1671.14 లక్షలు కాగా, ది.30-01-2026 నాటికి 21498 మంది సభ్యుల యొక్క వాటా మూలధనము రు.1666.38 లక్షలుగా ఉన్నది. ది.31-05-2025 నుండి ది.30-01-2026 వరకు సభ్యుల సంఖ్యలో పెరుగుదల 603 మరియు వాటా మూల ధనము రు. 4.76 లక్షలు తగ్గినది, వాటా మూలధనము తరుగుదల 0.28% గా నమోదైనది.

**2) పాలకవర్గము వారిచే మంజూరు చేయబడిన ఋణములను ఆమోదించుట**

**వివరణ:** గత మహాజనసభ సమావేశము అనంతరము ది.31-05-2025 నుండి 30-01-2026 వరకు ఋణములు కొరకు ధరఖాస్తు చేసుకొన్న సభ్యుల ధరఖాస్తులను పాలకవర్గము వారు పరిశీలించి 542 మంది సభ్యులకు రు. 5249.30 లక్షలు స్థిరాస్తి తనఖాపై ఋణములు మంజూరు చేసియున్నారు మరియు 6,174 మందికి బంగారు ఆభరణముల తనఖాపై రు.16,034.52 లక్షలు ఋణములు మంజూరు చేసియున్నారు.

బ్యాంకు నందు 31-05-2025 నాటికి 11501 మంది ఋణఖాతాదారుల యొక్క నిల్వయున్న ఋణములు రు. 50,514.45 లక్షలు కాగా, ది.30-01-2026 నాటికి 10815 మంది ఋణఖాతాదారుల యొక్క నిల్వయున్న ఋణములు రు. 50,676.04 లక్షలుగా ఉన్నవి. అనగా ది. 31-05-2025 నుండి ది.30-01-2026 మధ్య కాలములో రుణఖాతాదారుల తరుగుదల 686 మరియు నిల్వయున్న ఋణములు రు. 161.59 లక్షలు హెచ్చుగా ఉండి ఋణములు పెరుగుదల శాతము 0.32% గా నమోదైనది.

**3) వాయిదా మీరిన బకాయిదారుల జాబితాను సమీక్షించుట.**

**వివరణ:** ది.30-01-2026 నాటికి సభ్యుల వద్ద నిల్వ ఉన్న ఋణములు రు. 50,676.04 లక్షలుగా ఉన్నది. అందులో రు.1,241.00 లక్షలు వాయిదా మీరి ఉన్నవి. వాయిదా మీరిన అప్పులు నిల్వ యున్న అప్పులలో 2.45% గా ఉన్నది. రుణాల వసూళ్లు సంతృప్తికరంగా ఉన్నది.

ది.30-01-2026 నాటికి స్థూల నిరర్థక ఆస్తుల శాతము 8.06 గా ఉన్నది. ది.31-03-2026 నాటికి నిరర్థక ఆస్తుల శాతము కనిష్ఠ స్థాయికి తగ్గించుటకు సిబ్బంది కృషి చేయుచున్నారు.

**4) 2026-27 ఆర్థిక సం.నకు బ్యాంకు Concurrent Audit, System Audit మరియు ట్యాక్స్ ఆడిట్ చేయుటకు ఆడిటర్లను నియమించుట మరియు వారికి చెల్లించవలసిన ఫీజులను నిర్ణయించుట.**

**వివరణ:** పాలకవర్గము వారు 2026-27 ఆర్థిక సంవత్సరమునకు కాంకరెంట్ (ఏకకాలిక) ఆడిటర్లుగా M/s. గంగాధర్ & అసోసియేట్స్, చార్టర్డ్ అకౌంటెంట్స్, విజయవాడ వారిని రు.9,00,000/- ఫీజుతో నియమించుటకు ప్రతిపాదించి యున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆదేశిక సూచనలను అనుసరించి కాంకరెంట్ (ఏకకాలిక) ఆడిటర్ల నియామకము తప్పనిసరి అయినందున వారి నియామకమును ఆమోదించవలసి యున్నది.

పాలకవర్గము వారు 2026-27 ఆర్థిక సంవత్సరమునకు ఇన్ఫర్మేషన్ సిస్టం ఆడిటర్లుగా **M/s.** సూర్యనారాయణమూర్తి & కో., చార్టర్డ్ అకౌంటెంట్స్, విజయవాడ వారిని రు.3,25,000/- ఫీజుతో నియమించుటకు ప్రతిపాదించి యున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆదేశిక సూచనలను అనుసరించి ఇన్ఫర్మేషన్ సిస్టం ఆడిటర్ల నియామకము తప్పనిసరి అయినందున వారి నియామకమును ఆమోదించవలసి యున్నది.

పాలకవర్గము వారు. 2025-26 ఆర్థిక సంవత్సరమునకు టాక్స్ ఆడిటర్లుగా **M/s.** ఎమ్.ఎన్.రావు & అసోసియేట్స్, చార్టర్డ్ అకౌంటెంట్స్, విజయవాడ వారిని రు.4,00,000/- ఫీజుతో నియమించుటకు ప్రతిపాదించి యున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆదేశక సూచనలను అనుసరించి టాక్స్ ఆడిటర్ల నియామకము తప్పనిసరి అయినందున వారి నియామకమును ఆమోదించవలసి యున్నది.

పాలకవర్గము వారు. 2026-27 ఆర్థిక సంవత్సరమునకు బ్యాంకు నందు అంతర్గత తనిఖీ విభాగం సిబ్బందిని నియమించుట మరియు వారికి చెల్లించవలసిన వేతనములు నిర్ణయించుట. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆదేశక సూచనలను అనుసరించి బ్యాంకు నందు బలమైన అంతర్గత తనిఖీ విభాగం ఏర్పాటు చేయవలసియున్నందున, బ్యాంకింగ్ పరిజ్ఞానం గల వ్యక్తులను ఇంటర్నల్ ఆడిటరులుగా నియమించుటకు మరియు వారికి చెల్లించవలసిన వేతనము లేక పారితోషకము నిర్ణయించుటకు పాలకవర్గమునకు తగు సూచనలు మరియు అధీకృతము కల్పించవలసియున్నది.

**5) RBI నిబంధనల మేరకు డివిడెండ్ సమీకరణ నిధి (Dividend equalization Fund) నుండి రిజర్వు నిధి (Reserve Fund) కి బదిలీ చేసిన మొత్తాన్ని ఆమోదించుట.**

**వివరణ :** ఆర్‌బిఐ నిబంధనల మేరకు డివిడెండ్ సమీకరణ నిధి నుండి రిజర్వు నిధికి బదిలీ చేసిన మొత్తము రూ. 669.62 లక్షలను ఆమోదించవలసియున్నది.

**6) ఖాతాదారుల నుండి వసూలు చేసే వార్షిక సేవా రుసుమును ఆమోదించుట.**

**వివరణ :** ఖాతాదారుల నుండి ప్రతి సంవత్సరమునకు ఒక్కొక్క ఖాతాకు రూ. 50 + జిఎస్‌టి ఖాతా మెయింటినెన్స్ చార్జీ వసూలు చేయుటకు చర్చించి ఆమోదించవలసియున్నది.

**M.B. పద్మిని**
**సి.ఇ.ఓ.**

**సభ్యుల సమాచారము కొరకు బ్యాంకు వెబ్ సైట్ నందు ఉంచడమైనది**
**నకలు: బ్యాంకు హెడ్ ఆఫీస్ మరియు బ్రాంచిల నోటీసు బోర్డుల యందు ఉంచడమైనది**